# జాతీయాదాయం

1. జాతీయాదాయాన్ని మదింపు చేసే పద్ధతులు ఎన్ని? అవి ఏవి?

జ. **మూడు.** 1) ఉత్పత్తి మదింపు
2) ఆదాయ మదింపు
3) వ్యయ మదింపు

2. జాతీయాదాయాన్ని మదింపు చేసే సంస్థ? (గ్రూప్-2, 2008)

జ. **సీఎస్ఓ(సెంట్రల్ స్టాటిస్టికల్ ఆర్గనైజేషన్)**

3. సి.ఎస్.ఓ.ను ప్రణాళిక మంత్రిత్వ శాఖలో ఎప్పుడు కలిపారు? **జ.1973**

4. ఒక ఆర్థిక వ్యవస్థలోని రంగాలు?

జ. **1) ప్రాథమిక 2) ద్వితీయ 3) తృతీయ**

5. ఉత్పత్తి మదింపు పద్ధతి ద్వారా ఏ రంగాల్లో జాతీయాదాయాన్ని గణిస్తున్నారు?

జ. **ప్రాథమిక, ద్వితీయ రంగాలు**

6. ఉత్పత్తి మదింపు పద్ధతిని ఎలా ఉపయోగిస్తున్నారు?

జ. **$N.I = P_1Q_1 + P_2Q_2 + ... + P_nQ_n$**
**P = Price, Q = Quality**

7. ఉత్పత్తి మదింపు పద్ధతికి విభిన్న పేర్లు?

జ. విలువ కూర్పు (Value Added), పరిశ్రమ ఆధారిత (Industrial Origin), Inventory Method, జాబితా (Listed), గుణిజ (Multip -lication), నికర ఉత్పత్తి (Net product).

8. ఉత్పత్తి మదింపు పద్ధతి ద్వారా జాతీయాదాయం ఎలా వస్తుంది?

జ. **ఏడాది కాలంలో ఉత్పత్తి అయిన వస్తురాశి వాటి మార్కెట్ ధరలతో గుణించాలి.**

9. ఉత్పత్తి మదింపు పద్ధతిని ఉత్పత్తి సేవా పద్ధతి (Production Service Method) అని పేర్కొన్నవారు?

జ. **సైమన్ కుజ్‌నట్స్**

10. ఉత్పత్తి మదింపు పద్ధతి ద్వారా ప్రయోజనం?

జ. **మూడు రంగాలు జాతీయాదాయాన్ని ఏవిధంగా సమకూరుస్తున్నాయో తెలుసుకోవచ్చు.**

11. ఉత్పత్తి మదింపులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు?

జ. **1) అంతిమ వస్తువులను మాత్రమే తీసుకోవాలి. 2) స్వయంగా వినియోగం చేర్చాలి**
**3) అంతర్గత విలువ చేర్చాలి**

12. ఉత్పత్తి మదింపు పద్ధతిలో తీసుకోకూడనిది?

జ. **మధ్యంతర, పాత వస్తువులు, ముడి పదార్థాలు**

13. వాస్తవ జాతీయాదాయ పెరుగుదలను సూచించే విధానం?

జ. **స్థిర ధరల్లో జాతీయాదాయం**

14. ఉత్పత్తి కారకాలకు చెల్లింపులు మొత్తం కలిపితే వచ్చేది?

జ. **ఆదాయ మదింపు పద్ధతిలో జాతీయాదాయం**

15. ఉత్పత్తి కారకాలు ఏవి?

జ. **1) భూమి 2) శ్రమ**

**3) మూలధనం 4) వ్యవస్థాపన**

**5) సాంకేతిక విజ్ఞానం**

16. ఉత్పత్తి కారకాలకు చెల్లింపులు?

జ. **బాటకం, వేతనాలు, వడ్డీ, లాభాలు, రాయల్టీలు**

17. ఆదాయ మదింపు పద్ధతికి ఉన్న పేర్లు?

జ. **ఉత్పత్తి కారకాల చెల్లింపుల పద్ధతి, వాటాల పంపిణీ పద్ధతి, పంపిణీ పద్ధతి, ఉత్పత్తి కారకాల దృష్ట్యా జాతీయాదాయం**

18. ఆదాయ మదింపు పద్ధతి ద్వారా జాతీయాదాయం ఎలా గణిస్తారు?

జ. N.I.=బాటకం(Rent)+వేతనాలు (wa-ges)+వడ్డీ(interest)+లాభాలు (Pro- fits)+రాయల్టీలు(Royalties)+మిశ్రమ ఆదాయం(Mixed Income)

19. ఆదాయ మదింపు పద్ధతి ద్వారా జాతీయాదాయాన్ని గణించడంలో తీసుకోకూడనివి? (2008, గ్రూప్–2)

జ. **గృహిణి సేవలు, బదిలీ చెల్లింపులు, బహుమతులు, లాటరీలు, సెకండ్ హ్యాండ్ వస్తువుల విక్రయం వల్ల ఆదాయం, స్మగ్లింగ్, హవాలా, చట్ట వ్యతిరేకంగా వచ్చే ఆదాయాలు మొదలైనవి లెక్కించకూడదు.**

**నోట్:** సెకండ్ హ్యాండ్ వస్తువులు అమ్మడం వల్ల వచ్చే ఆదాయాన్ని కలుపకూడదు. కానీ వీటి అమ్మకం వల్ల ఏజంట్లకు వచ్చే కమిషన్‌ను జాతీయాదాయానికి కలపాలి.

2. షేర్లు కొనుగోలు చేసినపుడు 'పెరిగిన' 'విలువ'ను మాత్రమే లెక్కించాలి. మొత్తం విలువ లెక్కించకూడదు.

20. వ్యక్తులు, సంస్థలు, ప్రభుత్వం కలిసి అంతిమ వస్తువులపై చేసే ఖర్చు మొత్తాన్ని ఏమంటారు?

జ. **వ్యయ మదింపు పద్ధతి ద్వారా జాతీయాదాయం**

21. వ్యయ మదింపు పద్ధతికి పేర్లు?

జ. వినియోగ పెట్టుబడి, Disposable Income

22. వ్యయ మదింపు పద్ధతి ద్వారా జాతీయాదాయాన్ని గణించే విధానం?

జ. $NI = E_H + E_F + E_G$

$E_H$ = Expenditure of Households

$E_F$ = Expenditure of Firms

$E_G$ = Expenditure of Government

23. జాతీయాదాయ గణనలో పాక్షికంగా ఉపయోగిస్తున్న పద్ధతి?

జ. **వ్యయ మదింపు పద్ధతి. దీన్ని కేవలం ఒక్క గ్రామీణ నిర్మాణ రంగంలోనే ఉపయోగిస్తున్నారు.**

24. అభివృద్ధి చెందిన దేశాల్లో అనుసరిస్తున్న విధానం? **జ.వ్యయ మదింపు పద్ధతి**

25. ఆర్థిక వ్యవస్థలో గృహ, సంస్థల, ప్రభుత్వ, విదేశీ వ్యాపార రంగాల వ్యయాలను కలిపి ఏమంటారు? **జ.స్థూల దేశీయ వ్యయం**

26. వినియోగ వ్యయం అంటే?

జ. **గృహస్తులు (లేదా) గృహరంగం వ్యయం**

(Consumer Expenditure)

27. సంస్థల వ్యయాన్ని ఏమంటారు?

జ. **పెట్టుబడి వ్యయం (Investment Expenditure)**

28. ప్రభుత్వ వ్యయం అంటే?

జ. **ప్రజల సంక్షేమానికి చేసే వ్యయం**

29. విదేశీ వ్యయం అంటే?

జ. **ఎగుమతులు, దిగుమతులకు అయ్యే వ్యయం**

30. నికర ఎగుమతుల విలువ అంటే?

జ. **ఎగుమతుల నుంచి దిగుమతులు తీసివేస్తే వచ్చేది**

31. భారతదేశంలో జాతీయాదాయాన్ని గణించే పద్ధతులు? (2008, గ్రూప్-2)

జ. **మిశ్రమ పద్ధతి. ఉత్పత్తి, ఆదాయ మదింపు పద్ధతిని ఎక్కువ స్థాయిలో ఉపయోగిస్తున్నారు. వ్యయ మదింపు పద్ధతిని పాక్షికంగా ఉపయోగిస్తున్నారు.**

32. సీఎస్ఓ ప్రకారం కనిపించని రంగం?

జ. **పరిశ్రమలు**

33. ఇండియాలో మిశ్రమ పద్ధతి వాడడానికి కారణం?

జ. **పూర్తిస్థాయిలో కచ్చితమైన, నమ్మదగిన సమాచారం అందుబాటులో లేనందున**

34. గనుల తవ్వకం, క్వారీలు ఏ రంగం?

జ. **ప్రాథమిక**

35. సాధారణంగా గనులు, క్వారీలు దేనిలో భాగంగా చెపుతారు?

జ. **పరిశ్రమలు/పారిశ్రామిక రంగం**

36. వ్యయ మదింపు పద్ధతి ద్వారా లెక్కించే రంగం?

జ. **గ్రామీణ నిర్మాణ రంగం మాత్రమే**

37. ఇండియా జీడీపీ (ప్రస్తుత ధరల్లో) 2004-05లో ఎంత?

**జ. ₹ 29,71,464 కోట్లు**

38. ఇండియా జీడీపీ 2004-05 స్థిర ధరల్లో ఎంత?

**జ. ₹ 29,71,464 కోట్లు**

39. భారతదేశంలో ఏ ఆధార సంవత్సరాన్ని పరిగణిస్తున్నారు? జ.2004-05

40. 2006-07 సంవత్సరానికి ఇండియా జీడీపీ (ప్రస్తుత ధరల్లో) ఎంత?

**జ. ₹ 39,52,241 కోట్లు**

41. 2006-07 సంవత్సరానికి ఇండియా జీడీపీ (స్థిర ధరల్లో) ఎంత?

**జ. ₹35,66,011 కోట్లు**

42. 2007-08కి ఇండియా జీడీపీ (స్థిర ధరల్లో) ఎంత?

**జ. ₹38,98,958 కోట్లు**

SAKSHI